సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని మాసాహెబ్ పేట గ్రామానికి చెందిన కంకిపాటి నాగ సత్యవతి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సిఫార్సు మేరకు రూ.1.62 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ మంజూరు అయింది. ఈ చెక్కును తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, కట్టా శ్రీను, పసగడుగుల వెంకటరమణ, బొలిశెట్టి అప్పారావు, వద్దాది వాసు, కొంతం గంగారావు, కంకిపాటి గోవిందు, వెలుగుల నానాజీ, వెలుగుల గంగారావు, కంకిపాటి నానాజీ, అడపా నర్సింగరావు, కంకిపాటి సూరిబాబు, కంకిపాటి వెంకట సంజీవి, గెద్దమూరి నాగేశ్వరరావు, వెలుగుల ప్రసాద్, వెలుగుల నూకరాజు, గంట నూకరాజు, కొమర్తి రామకృష్ణ, కంకిపాటి చక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పారిశుధ్యానికే ప్రాధాన్యం

విశాలాంధ్ర-కే.కోటపాడు : స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో పారిశుధ్యానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆసుపత్రి సూపరింటెంట్ శ్రీలక్ష్మి తెలిపారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ కార్యక్రమాలను ప్రభుత్వం మొదలుపెట్టిన దృష్ట్యా ఆసుపత్రి పరిసరాలను శనివారం శుభ్రం చేశారు. ఆసుపత్రి చుట్టుపక్కల ఉన్న పనికిరాని మొక్కలను తొలగించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు సిబ్బందిచే ప్రతిరోజు ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కోటేశ్వరరావు డాక్టర్ రెడ్డి రమ డాక్టర్ వైదేహి డాక్టర్ సునీల్ డాక్టర్ నందకిషోర్ డాక్టర్ కుశమరాణి డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ సురేంద్రబాబు డాక్టర్ సుమన్ లత తో పాటు ఆసుపత్రి సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ముసుగులో సాగునీటి కాలువ గట్టు ఆక్రమణ

50 తాటిచెట్లు నరికివేత... ఇరిగేషన్ ఏఈ పరిశీలన

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పెదరామభద్రపురం గ్రామ సమీపంలో రియల్ ఎస్టేట్ ముసుగులో సాగునీటి కాలువ గట్టు ఆక్రమించుకొని చదును చేశారంటూ కూటమి పార్టీల నాయకులు ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ ఏఈ శ్రీరామమూర్తి పరిశీలించారు. సుమారు పది ఎకరాల్లో లేఅవుట్ వేస్తున్న యజమాని లే అవుట్ కు ఆనుకుని ఉన్న ఊడు పల్లపు కాలువ గట్టు కట్ చేసి చదును చేసి లేఔట్ లో కలిపేసుకున్నారని కూటమి పార్టీల నాయకులు తెలిపారు. కాలువ గట్టు పూర్తిగా ధ్వంసం చేసి లేఅవుట్లో కలిపేసుకున్నారని ఇరిగేషన్ ఏఈ శ్రీరామమూర్తి గుర్తించారు. కాలువ గట్టుపై ఉన్న సుమారు 50 తాటి చెట్లను కూడా నరికి వేశారని తెలిపారు. 8 అడుగుల వెడల్పు 400 మీటర్ల పొడవు ఉన్న కాలువ గట్టును లేఅవుట్ యజమాని కట్ చేసి ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ విషయమై లేఅవుట్ యజమానికి నోటీసులు జారీ చేస్తామని, కాలువ గట్టు తిరిగి నిర్మిస్తామని, సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు చించలపు ప్రదీప్, సింగంశెట్టి నాగేశ్వరరావు, కలిగట్ల శ్రీను, కలిగట్ల మూలాస్వామి, మంచిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక డీఈవో తనిఖీ

విశాలాంధ్ర-సబ్బవరం : విద్యార్థులు ఇష్టపడి చదివితే తమ లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. మండలంలోని మల్లునాయుడుపాలెం ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు పరీక్షలు అంటే భయపడకుండా ఇంతవరకు తాము పదవ తరగతిలో వ్రాసిన యూనిట్,సమ్మేటివ్ -1,2 పరీక్షలు ఎలా రాశారో అలాగే తాము రాసిన పరీక్షలన్నీ రివిజన్ చేసుకొని రాయడమే పబ్లిక్ పరీక్ష అని అయన అన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు గురికాకుండా ప్రశాంతంగా చదువుకోవాలని సూచించారు. హాస్టల్ లో ఉన్న విద్యార్థులను అక్కడ సౌకర్యాలను, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఏదైనా సందేహం ఉంటే ఆ తరగతి ఉపాధ్యాయులను అడిగి చేసుకోవాలని సూచించారు. అలాగే మల్లు నాయుడుపాలెం హై స్కూల్ విద్యార్థుల ఇండ్లకు వెళ్లి కూడా విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు టీవీలు పెట్టవద్దని సూచించారు. కొంతమంది డీఈవో సూచనలను తప్పకుండా పాటిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓలు లక్ష్మణరావు, రవీంద్ర నాయుడు ,ప్రధానోపాధ్యాయులు ఎల్. సాంబమూర్తి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పప్పుశెట్టిపాలెం భూములపై రీసర్వే చేపట్టాలి

నర్సీపట్నం ఆర్డీవో వివి రమణకు రైతుల ఫిర్యాదు

విశాలాంధ్ర-గొలుగొండ : గత ప్రభుత్వ హాయములో చేపట్టిన భూ సర్వేలో పప్పు శెట్టిపాలెం లో భూములు నమోదు తప్పులు తడకగా జరిగిందని రైతులు ఆర్డీవో వివి రమణకు ఫిర్యాదు చేశారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ పర్యటన రద్దు కావడంతో నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ తాసిల్దార్ పి శ్రీనివాసరావు రైతుల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసి బదిలీపై వెళ్లిన అప్పటి డిటి ఆనంద్, సర్వేయర్ చినబాబు వీఆర్వో అప్పారావు వైసీపీ గ్రామ నాయకులు కలిసి రైతుల జిరాయితీ భూములను 22/ఏగా మార్పు చేసి సాగుకు రైతులు భూములపై అవకతవకలకు పాలిపడ్డారని వారు అన్నారు. కావున పప్పిశెట్టిపాలెం గ్రామంలో భూములు పై విచారణ చేపట్టాలని వారి సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ మాకిరెడ్డి వరహాల బాబు మాజీ సర్పంచ్ గుడ్డేటి రాజబాబు, బంగారు బాబు లగుడు అచ్చమ్మ నాయుడు గోకేటి అప్పలరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను అర్హులైనవారికి అందించాలి

మండల ప్రత్యేక అధికారి కె రమామణి

విశాలాంధ్ర-సబ్బవరం : సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను మండల ప్రత్యేక అధికారి కె.రామామణి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో, పంచాయతీల కార్యదర్శిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పంపిణీ చేసినందుకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే అభివృద్ధి పనులపై దృష్టి సారించి వేగవంతం చేయాలని కోరారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాలుపంచుకున్న అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, ఈఓఆర్డి చైతన్య, తాసిల్దార్ బి. చిన్నకృష్ణ,పలు శాఖల అధికారులు, కార్యదర్శులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ ఉద్యోగులు రక్తదానం

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని కేశవరం సమీపంలో ఉన్న డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ ఉద్యోగులు రక్తదానం చేశారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లల కొరకు డెక్కన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్, హెచ్.ఆర్ పి.వి.ఎస్.ఎస్.రాజు ఆధ్వర్యంలో మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వహణలో మదర్ బ్లడ్ బ్యాంక్, వైయస్ఆర్ బ్లడ్ బ్యాంక్‌తో కలిసి మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 230 మంది ఉద్యోగులు రక్త దానం చేశారు. తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు అవసరం దృష్ట్యా గత రెండు సంవత్సరాలుగా కంపెనీ నందు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని రాజు తెలిపారు. ఈ సందర్భంగా తలసేమియా పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.

డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం నందు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని స్థానిక డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం(బాలురు) నందు 2025-26 విద్యా సంవత్సరంనకు 5వ తరగతి, ఇంటర్ మొదటి సంత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రామకృష్ణ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతిలో ప్రవేశానికిగాను 2024-25 సం.లో 4వ తరగతి, ఇంటర్ మొదటి సంత్సరంలో ప్రవేశానికి 10వ తరగతిలో ఉత్తీర్ణులు అయ్యి ఉండాలన్నారు . ప్రవేశ దరఖాస్తు కొరకు విద్యార్థి యొక్క ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో (https://apbragct.apcfss.in) ద్వారా ఆన్లైన్‌లో గానీ లేదా జిల్లాలో గల మీ దగ్గరలో ఉన్న ఏదైనా డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులంనకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అభ్యర్థులు దరఖాస్తును మార్చి 6వ తేది సాయంత్రం 4.30ని.లోగా పంపించాలని కోరారు.

ఉత్సాహంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర నిర్వహణ

విశాలాంధ్ర-యలమంచిలి : పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు నెలలో ప్రతి మూడవ శనివారం పట్టణంలో గాంధీ నగరం సచివాలయ వార్డుల నందు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయు కార్యక్రమంపై అవగాహన గెలిపించడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, సానిటరీ సిబ్బంది ఉదయం వార్డుల్లో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతిరోజు తడి చెత్తను, పొడి చెత్తను వారానికి రెండు రోజులు బుధవారం, శనివారం తడి చెత్త, పొడి చెత్త సేకరించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ముందుగా పైలెట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం కావడంతో మిగతా వార్డులో కూడా ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్ స్వయంగా ప్రతిరోజు ఒక వార్డులో పర్యటించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సహకారంతోనే తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయడం సాధ్యమవుతుందని ప్రజలందరూ విధిగా తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వాల్సిందిగా, అంతేకాక దోమల నివారణకు ప్రతి ఇంటి వద్ద సెప్టిక్ ట్యాంక్ గొట్టాలపై నెట్ లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ప్రజల సహకారంతోనే ఇటువంటి కార్యక్రమాలను విజయవంతం చేయగలమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిజేఎస్ పి రాజు, డిపిఓ శ్రీలక్ష్మి, ఏఈ నానాజీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వల్లా శ్రీనివాసరావు, 12వ వార్డు త్రినాధ రావు, శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రి లు, వార్డులలోని ప్రజలు, మున్సిపల్ వర్కర్లు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో లోపల, బయట చుట్టూ పరిసరాలు శుభ్రం చేసుకోవాలని ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ కార్యాలయంలో ఫర్నిచర్ తో పాటు రికార్డుల రూము, టాయిలెట్స్ టెర్రస్ వంటివి కూడా శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు.

నాతవరం : శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాలం శేషు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి తడి చెత్త పొడి చెత్తను సేకరించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు ఎక్కడబడితే అక్కడ చెత్తను వేయరాదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యస్.రాయవరం : మండలంలో దార్లపూడి గ్రామంలో

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం వరకు శనివారం గ్రామంలోని పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ కళ్యాణ్, వెలుగు ఏపిఎం శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మకవరపాలెం: మండలంలో అన్ని సచివాలయ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసరాలన్నీ శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సీతామహాలక్ష్మి మాకవరపాలెం కార్యదర్శి బాలదొర,

బూరుగుపాలెం కార్యదర్శి రమేష్‌తోపాటు పలు గ్రామాల కార్యదర్శులు సచివాలయ సిబ్బంది అంగన్వాడి టీచర్లు సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్బవరం : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన

సమాజాన్ని ఏర్పర్చుకోవచ్చని స్థానిక ఎంపీడీవో పి. పద్మజ అన్నారు. ఈ సందర్భంగా సబ్బవరం సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి, ఆ పరిసరాలను శుభ్రం చేశారు. అలాగే స్థానిక పీహెచ్సీలో వైద్యాధికారి డా.ఎస్.ఎన్.ఆర్ చక్రవర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఐఓ పాల్గొని పర్యవేక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయా లలో, పాఠశాలలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాలు ఆయా కార్యాలయాల సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం సర్పంచ్ డి. ప్రసాదరావు, కార్యదర్శి కే. శ్రీనివాసరావు, ఎంఈఓ-1 ఎస్.లక్ష్మణరావు, ఎంఈఓ-2 రవీంద్రబాబు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

మునగపాక : గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరు ఇళ్లల్లోనూ,

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎం.ఉషారాణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటినుండి చెత్తను తడి, పొడిగా విడదీసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచు కోవడంలో స్థానికుల సహకారం ఉండాలని, స్వచ్ఛాంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నాగులాపల్లి గ్రామంలో పర్యటించి షాపులు, ఇండ్ల లోని చెత్తను కాలువలలోను, రోడ్డుపైన వేయకూడదని, ప్రతిఒక్కరు చెత్తబుట్టలను వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డి ఎం.సోమరాజు, సెక్రటరీలు ఎం.రమేష్, పి.నాగేశ్వర రావు సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధులతో ఇంకుడు గుంతల నిర్మాణం

విశాలాంధ్ర-కే.కోటపాడు : ఉపాధి హామీ నిధులతో అవసరమయ్యే వారికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని డుమా పిడిఆర్ పూర్ణిమ దేవి తెలిపారు. శనివారం ఈ మండలం కే కోటపాడు కే సంతపాలెం గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఇంకుడు గుంతలు నాణ్యంగా తయారు చేయాలన్నారు. ఇంటిలో వాడుక నీరు ఇంటి పరిసరాలలో నిలువ ఉండకుండా ఉండటానికి, భూగర్భ జలాలు పెరగడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఒక్కో గుంత కు 6,500 రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కే.కోటపాడులో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సాంబశివరావు డుమా ఏపీవో బి శ్రీనివాసరావు, ఈవో పీఆర్డి రమణి , ఎన్ఆర్ఈజీఎస్ ఏపిఓ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పాఠశాలలో క్లస్టర్ల ఏర్పాటు

విశాలాంధ్ర-మాకవరపాలెం : రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఫిబ్రవరి 15వ తేదీన మాకవరపాలెం మండలంలో రెండు క్లస్టర్లలో అనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాకవరపాలెం మరియు గిడుతూరు ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సమావేశాలు ఏర్పాటు చేయడమైనది.మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రగతి విశ్లేషణ , వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక శ్రద్ధ, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహణ, విద్యార్థుల గ్రేడింగ్,సిలబస్ పూర్తయిందా లేదా,మరియు సబ్జెక్ట్ లో కఠిన భావనలను ఏ విధంగా బోధించాలి,అనే అంశాలపై ఉపాధ్యాయులు చర్చించి మంచి బోధనా వ్యూహాలను రూపొందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాకవరపాలెం లో జరిగిన క్లస్టర్ సమావేశంలో పరిశీలకునిగా సందర్శించిన ఎంఈఓ 2 పి ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల స్థాయికి తగినట్లుగా బోధించాలని.వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.గిడుతూరు క్లస్టర్ సమావేశంలో ఎంఈఓ 1 జాను ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సమావేశాలు క్లస్టర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. అచ్యుత రామయ్య, వి. బాబ్జీ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీ.ఐ పిన్నింటి రమణ

విశాలాంధ్ర-సబ్బవరం : రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని సబ్బవరం సి.ఐ పిన్నింటి రమణ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక దుర్గాలమ్మ తల్లి ఆలయం ఆవరణలో శనివారం తాసుపల్లి ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నాయుడు జన్మదినం పురస్కరించుకొని శ్రీ బంగారమ్మ తల్లి సేవా సమితి అధ్యక్షుడు సింగంపల్లి వెంకట్రావు, సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం ఈ రక్తదాన శిబిరాన్ని సి.ఐ పిన్నింటి రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానమని ఆపదలో ఉన్నవారికి ప్రాణాలను దానం చేయడమే నని అన్నారు. ఈ రక్తదాన శిబిరం శ్రీ బంగారు తల్లి సేవ సమితి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, లైవ్ షేర్ బ్లడ్ బ్లడ్ బ్లాంక్ లు సౌజన్యంతో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 150 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. 100 మంది నుంచి 100 యూనిట్లు రక్తాన్ని సేకరించారని తెలిపారు. అనంతరం శ్రీబంగారు తల్లి సేవా సమితి సభ్యులు కేక్ కట్‌చేసి శంకర్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంగారు సేవాసమితి అధ్యక్షుడు సింగంపల్లి వెంకట్రావు, సేవా సభ్యులు, యువతీ, యువకులు, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

బొలిశెట్టి గోవింద్‌ను మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పరామర్శ

విశాలాంధ్ర-యస్.రాయవరం : వైస్ ఎంపీపీ వైసీపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావును మాజీ ఎమ్మెల్యే నియోజవర్గం వైసిపి ఇన్ చార్జ్ కంబాల జోగులు పరామర్శించారు. రెండు రోజులు క్రితం గోవిందరావు తండ్రి బొలిశెట్టి అప్పారావు మృతి చెందారు . దీంతో శనివారం ఎస్. రాయవరంలో ఆయన నివాసానికి జోగులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ప్రధమ వార్షికోత్సవానికి ఏర్పాటు

విశాలాంధ్ర-యలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలో రాంనగర్ సమీపంలో గల టిడ్కో కాలనీలో గత ఏడాది ప్రతిష్ట చేసిన హనుమాన్ దేవాలయానికి 18వ తేదీతో సంవత్సరం పూర్తి కావడంతో ప్రథమ వార్షికోత్సవం చేసేందుకు కార్యవర్గ సభ్యులు, నివాసితులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ముందు రోజు 17వ తేదీన వినాయక, షిరిడి విగ్రహాలు ప్రతిష్ట చేసేందుకు, 18వ తేదీన వార్షికోత్సవం పురస్కరించుకొని భారీ అన్నసమారాధన, తీర్థ మహోత్సవం నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

ఘనంగా కోదండ సీతారామాలయం ధ్వజస్తంభం ప్రతిష్ట

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని బంగారమ్మపాలెం గ్రామంలో శ్రీశ్రీ కోదండ సీతారామాలయం వద్ద శనివారం ఉదయం 10.45 నిమిషాలకు ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవం రామాలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాడి లావణ్య కన్నమనాయుడు, ఎంపీటీసీ రాపేటి అరుణ రాము, దంపతులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించారు. అనంతరం సీతారాములను దర్శించుకున్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజ్ , చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు, పెందుర్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు గండి రవికుమార్, యువ నాయకులు గండి వంశీ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి సీతారాములను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బోకంసూర్యకుమారి రామునాయుడు, మాజీ జెడ్పిటిసి కోటాన రాము, బోను నాయుడు, బొద్దేటి మహాలక్ష్మి నాయుడు, మల్ల బాలాజీ, ఎడ్ల నాయుడు, చీరికి దేవుడు, మాజీ ఎంపిటిసి బీసెట్టి వెంకట్రావు, దొడ్డి రాజు కోటి , దాడి సూరిబాబు, దొడ్డి శ్రీను, దొడ్డి రాము, సిలపరిశెట్టి మూలి నాయుడు ,సత్యనారాయణ, ఆదారి వెంకట్రావు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పి.ఎల్.పురం గ్రామ సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పి.ఎల్.పురం గ్రామ సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీవో జయప్రకాశరావు తెలిపారు. పనివేళల్లో మూత పడ్డ గ్రామ సచివాలయం అనే వార్త విశాలాంధ్రలో ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు పంచాయితీ కార్యదర్శి తో పాటు, సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ నోటీసులు జారీ చేశారు. పనివేళల్లో సచివాలయానికి తలుపులు వేయాల్సిన అవసరం ఏమిటని, కార్యాలయంలో సిబ్బంది ఒకరు కూడా లేకపోవడం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని మెమోలో పేర్కొన్నారు. 24 గంటల్లోగా సరైన సంజయిషి ఇవ్వాలని, లేదంటే ఫిబ్రవరి నెల జీతం నిలిపివేస్తామని మెమోలో తెలియజేసినట్లు ఎంపీడీవో జయప్రకాశరావు తెలిపారు.

సి.సి రోడ్ల నిర్మాణంతో గ్రామాలు అభివృద్ధి

మండల జనసేన అధ్యక్షులు టెక్కలి పరశురామ్

విశాలాంధ్ర-మునగపాక : మండలంలో గణపర్తి గ్రామంలో యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో 5 లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురామ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలకు కొత్తగా సి.సి రోడ్లు నిర్మించడం ద్వారా మహిళలు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల జనసేన ప్రధాన కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్, మారిశెట్టి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దిపాలెంలో జీడి టేకుతోట దగ్ధం

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం మండలం పెద్దిపాలెం గ్రామంలో శనివారం జీడి తోట దగ్ధమైంది. గ్రామానికి చెందిన 9 మంది రైతులు సాగు చేసుకుంటున్న 6 ఎకరాల జీడి, టేకు తోట, పూత దశలో ఉన్న జీడితోట అగ్నికి ఆహుతి కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.కాలిపోయిన జీడి తోటను రెవిన్యూ అదికారి ఆర్ఐ జట్టి, వీఆర్వో కుమారి పరిశీలించి నివేదిక ఉన్నత అధికారులకు పంపిస్తామని తెలిపారు.

ఘనంగా శ్రీ సీతారాములు తీర్థం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని ఎల్లుప్పి పంచాయతీ, మర్రిపాలెం గ్రామంలో శ్రీసీతారాముల తీర్థ మహోత్సవం తీర్థ మహోత్సవం ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి సీతారాములకు ధూప, దీప, నైవేద్యాలతో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో తమ, తమ చెల్లించుకున్నారు. సాయంత్రం స్వామి గరిడిలతో, చిటికెల భజనలతో ,మహిళా కోలాటాలతో మందుగుండు సామగ్రితో, పలు సంస్కృతక కార్యక్రమాలు బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు అమరపిన్ని నరసింగరావు, తుంపాల కోటేశ్వర రావు, తుంపల శివ,ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి : ఎస్పీ తుహిన్ సిన్హా

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, ప్రయాణికులకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. మాట్లాడుతూ గతనెల 16 నుండి ఈనెల 15 వరకు జిల్లాలో పోలీసు, ఆర్టీఏ, రెవెన్యూ యంత్రాంగంతో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం, 2025 లో భాగంగా... రోడ్డు సేఫ్టీపై వివిధ రూపాలలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో సుమారు 94 కిలో మీటర్లు దాకా జాతీయ, 368 కిలోమీటర్లు రాష్ట్ర రహదారులు ఉన్నాయి. ఇదే స్థాయిలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 313 మంది దాకా చనిపోయారు. 734 మంది దాకా గాయాలపాలయ్యారు. ఇందులో 36 శాతం ద్విచక్ర వాహనాల రోడ్డు ప్రమాదాలు ఉన్నాయి. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారే అధికంగా రోడ్డు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా చనిపోవడం, క్షతగాత్రులుగా మిగలడం జరిగింది. ఈనేపథ్యంలో నాణ్యమైన హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాల గురించి, హెల్మెట్ ధరించకపోవడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి ఈ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారికి రక్షణ కవచంలా హెల్మెట్ ఉంటుందన్నారు.దీంతో పాటు ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని... ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సీ.ఎం.ఆర్ షాపింగ్ మాల్, సాగర్ సిమెంట్ వారి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా 75 స్టాపర్ బోర్డులను జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు హోండా షోరూం కంపెనీ వారి సి.ఎస్.ఆర్ నిధుల నుండి 30 హెల్మెట్లు జిల్లా ఎస్పీ చేతులమీదుగా అందజేశారు. ముందుగా అనకాపల్లి పట్టణంలో హెల్మెట్ ర్యాలీ జరిగింది. సి.ఐలు, ఎస్సైలు, ఆర్టీఏ అధికారులు, సిబ్బంది హెల్మెట్లు ధరించి రింగ్ రోడ్డు జంక్షన్ నుండి నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా డీఎస్పీ ఆఫీస్ కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి, ట్రైనీ డీఎస్పీ ఎం.వి.కె. చైతన్య, ఇన్స్పెక్టర్లు ఎస్.లక్ష్మణమూర్తి, ఎం.వెంకట నారాయణ, టీ.వీ.విజయ్ కుమార్, జి.అశోక్ కుమార్, ఏ.స్వామి నాయుడు, ఎస్సైలు శేఖరం, సత్యనారాయణ, ఈశ్వరరావు, సంతోష్ కుమార్, రవికుమార్, వెంకటేశ్వరరావు, అర్జునరావు ఇతర ఆర్టీఏ అధికారులు, అనకాపల్లి టౌన్ , ట్రాఫిక్ సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే కోళ్ళ దంపతులు

నూతన వధూవరులకు ఆశీర్వాదాలందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వావిలపాడు వీలుపర్తి గ్రామాలలో శనివారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను శృంవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ దంపతులు ఆశీర్వదించారు. వీలుపర్తి గ్రామ సర్పంచ్ శానాపతి అప్పారావు లీలా దంపతుల ప్రథమ పుత్రుడు మధు వివాహమునకు, అలాగే వావిలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వెచలపు ముత్యాల నాయుడు ప్రథమ పుత్రుడు వంశీ వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే దంపతులు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎల్.కోట మాజీ జడ్పిటిసి కరెడ్ల ఈశ్వర రావు,ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షుడు గోగాడ నాయుడు,కోటాన విజయ్ కుమార్, గోగాడ జగన్నాథం నాయుడు,గుంటపల్లి దేముడు నాయుడు, గండి గోవింద నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కే.కోటపాడు : ఈ మండలం చౌడువాడ గవరపేటలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ దాడి ఎరుకునాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో ఏర్పాటుచేసిన మహిళల కోలాట పోటీలు అందర్నీ ఆకట్టుకున్నాయి. మహిళ విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రొంగలి మహేష్ బత్తి రమణ చల్లా సత్యనారాయణమూర్తి, అక్కునాయుడు, పూడి నారాయణమూర్తి, తనకల పట్టాలు, దాట్ల శ్రీనురాజు, కుంచా అంజిబాబు, శరగడం అచ్చంనాయుడు, శరగడం అప్పారావు, మల్ల వెంకటరావు పెంటకోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మీడియాలో గిరిజన దృక్పథాలు అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మీడియాలో గిరిజన దృక్పథాలు" అనే థీమ్ పై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ నిర్వంహించింది. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం, సోషల్ వర్క్ విభాగం కలిసి నిర్వహించిన వర్క్‌షాప్ లో మీడియా ప్రొఫెషనల్స్, అకడమీషియన్లు, విద్యార్థులు పాల్గొని, ప్రధాన సమాచార మాధ్యమాల్లో గిరిజన సముదాయాల ప్రాతినిధ్యం గురించి చర్చించారు. ఈ కార్యక్రమాన్ని మఖన్లాల్ చతుర్వేది జాతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ మాజీ డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ కెజి సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్జినలైజ్డ్ కమ్యూనిటీల స్వరాలను మీడియా ద్వారా ప్రసారం చేయడంలో మీడియా కీలక పాత్రను పోషించాల్సి ఉందన్నారు. జర్నలిజంలో గిరిజనుల ప్రాతినిధ్యానికి మరింత సమగ్ర, నైతిక విధానం అవసరమన్నారు. స్థానిక జ్ఞాన వ్యవస్థలు, సాంస్కృతిక గుర్తింపులను గౌరవించే కథనాలను రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ శరత్ చంద్ర బాబు తన అధ్యక్ష ఉపన్యాసంలో, గిరిజనుల దృక్పథాలపై అర్థవంతమైన అకాడెమిక్ చర్చలను ప్రోత్సహించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను పునరుద్ఘాటించారు. మీడియా నిరూపణలు గిరిజన సముదాయాల యొక్క నిజమైన

జీవిత వాస్తవికతలను ఖచ్చితంగా ప్రతిబింబించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. సిజినెట్ స్వర సహ-స్థాపకుడు, జర్నలిస్ట్ శుభ్రాంశు చౌదరి మాట్లాడుతూ గిరిజన సముదాయాలను సాధికారత చేయడంలో సిటిజన్ జర్నలిజం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ది హిందూ ప్రిన్సిపల్ కరెస్పాండెంట్ అప్పల నాయుడు ప్రసంగిస్తూ గిరిజన సమస్యలపై తన విశ్లేషణను పంచుకున్నారు. గిరిజన సముదాయాలు, ప్రధాన ప్రవాహ సమాజం మధ్య గల అంతరాన్ని తగ్గించేందుకు బాధ్యతాయుతమైన విలేఖరిత్వం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో. విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి : ఎస్టీయు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సూరిబాబు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం చిన్న పిల్లలు, ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడు, నాలుగు కిలోమీటర్లు నడిచి ఇళ్లకు చేరుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఫైనల్ పరీక్షలు నిర్వహించిన అనంతరం మొత్తం విద్యార్థులను కూడా ఇళ్లకు పంపి అర్ధ రోజు సమావేశాలు నిర్వహించడం అన్యాయం అన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా బలవంతంగా ఉదయం పాఠశాలలకు వెళ్లడమే కాకుండా సాధారణ సెలవులు కూడా మంజూరు చేయకపోవడం సరైన పద్ధతి కాదన్నారు.కావున స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు.

శిశువుల సంరక్షణ విషయంలో జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర-కంటోన్మెంట్ విజయనగరం : ప్రభుత్వ ఆధీనంలో నడిచే శిశు గృహా, బాల సదన్లో ఉండే శిశువులు, విద్యార్థుల సంరక్షణ విషయంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి సూచించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆమె తొలుత కేఎలప్పురంలో ఉన్న శిశు గృహాన్ని సందర్శించారు. అందులో ఉన్న ఒక శిశువుకు 'సహస్ర' అనే నామకరణం చేశారు. అనంతరం బాల సదనంలో ఉన్న పిల్లల నమోదును పరిశీలించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనాధలను, బీక్షాటన చేస్తున్న వారిని గుర్తించి సదనంకు చేర్చాలని సిబ్బందికి సూచించారు. వంట గదిని, పిల్లల మంచాలు, పరుపులను పరిశీలించారు. స్వచ్ఛత, శుభ్రత మరింత పాటించాలన్నారు. తదుపరి నెల్లిమర్ల కేజీబీవీ కేంద్రాన్ని సందర్శించారు. పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న పిల్లలకు ధైర్యాన్నిచ్చేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా సాగేలా చూడాలన్నారు. పిల్లలు మానసికంగా ఇబ్బంది పడరాదన్నారు. ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తాన బేగం, విజయనగరం సీడీపీవో జి.ప్రసన్న పలువురు అధికారులు. ఉద్యోగులు పాల్గొన్నారు.

సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన కర్రి సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక:మండల కేంద్రం మునగపాకలో వెలసిన శ్రీ ముసిలితల్లి అమ్మవారి ఆలయంలో ఫైవ్ ఎలిమెంట్స్ క్రియేషన్స్ జీఎంఎవి ప్రొడక్షన్ నెం-2 బ్యానర్‌పై రూపొందుతున్న కొత్త సినిమాకి పూజా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కర్రి సాయికృష్ణ క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రానికి దర్శకుడు, నిర్మాతగా కె.నవీన్ తేజస్ వ్యవహరిస్తున్నారు. హీరోగా రాజేష్ బేజ్జాంకి, ముఖ్య పాత్రలలో ఎం.చిన్న గణేష్, అఖిల్ నటించగా, హీరోయిన్‌గా శ్రీజనా నటిస్తున్నారు. ఈ సందర్భంగా సాయికృష్ణ ఈ సినిమా విజయవంతం కావాలని, నటీనటులు, టెక్నీషియన్లకు మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు, నిర్మాత కె. నవీన్ తేజస్, చిత్ర బృందం,సినీ ప్రముఖులు, పెంటకోట విజయ్, దాడి శివ, పెంటకోట శ్రీరామమూర్తి, అభిమానులు పాల్గొని చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

నిబంధనలు పాటించని వారి లైసెన్స్‌లను రద్దు చేస్తాం

- రహదారి భద్రతపై అవగాహన ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని, ఇక పై నిబంధనలు పాటించని వారి లైసెన్స్ సు రద్దు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం 36 వ జాతీయ రహదారి భద్రతా మసోత్సవం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ వేగం కన్నా సురక్షితంగా చేరడం ముఖ్యమని, ప్రతి వాహన దారుడు తాను సురక్షితంగా ఉంటూ పక్క వారిని కూడా సురక్షితంగా ఉంచాలని అన్నారు. ప్రమాదాలు తరచుగా జరిగే ప్రదేశాలను గుర్తించి సి సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఉప రవాణా కమీషనర్ మణి కుమార్ మాట్లాడుతూ రహదారి భద్రత సామాజిక బాధ్యతగా భావించాలని తెలిపారు. దేశం లో ఏటా సుమారు 2 లక్షల మంది ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారని, 18 ఏళ్ళు లోపల వయసున్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని అన్నారు. రహదారి భద్రత పాఠ్య పుస్తకాలలో ఒక పాఠం గా చర్చ పలసి ఉందని అన్నారు. ఆర్.టి.సి అధికారి అప్పల నారాయణ మాట్లాడుతూ బస్సు లన్నింటిని రహదారి భద్రత పై ఆడిట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉత్తమ డ్రైవర్లు గా నిలిచిన జిల్లా కలెక్టర్ డ్రైవర్ కృష్ణ, జిల్లా ఎస్.పి డ్రైవర్ ప్రసన్నకుమార్, ఆర్.టి.సి లో పని చేస్తున్న ఉత్తమ డ్రైవర్లకు, రహదారి భద్రత పై అవగాహన కలిగిస్తున్న ఎన్.సి.సి కాడెట్లకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ సమావేశంలో లారీ అసోసియేషన్ , ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్, ఆర్ టిసి, ఎన్సీసి సి విద్యార్థులు పాల్గొన్నారు.